www.ninadam.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం

# నారక్కపేటలో ఘనంగా జన సురక్ష క్యాంపెయిన్



నల్లబెల్లి, సెప్టెంబర్ 22 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని నారక్కపేట గ్రామంలో ఈ రోజు జన సురక్ష క్యాంపెయిన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు, కేసముద్రం, నర్సంపేట బ్రాంచ్‌లకు చెందిన బ్యాంక్ మిత్రులు పాల్గొని గ్రామ ప్రజలకు రీ-కేవైసీ, జన సురక్ష పథకాల నమోదు వంటి సేవలను అందించారు. ఈ సందర్భంగా యూబీఐ సెంట్రల్ ఆఫీసు నుండి విచ్చేసిన సీనియర్ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పి ఎం జె జె బి వై,ప్రధానమంత్రి సురక్ష బీమా పీఎం ఎస్ బి వై, అటల్ పెన్షన్ యోజన ఏ పి వై . రీ-కేవైసీ తదితర పథకాల గురించి గ్రామస్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, సీజీఎం రీజనల్ డైరెక్టర్ (ఆర్‌బీఐ-హైదరాబాద్), ఆర్. గిరిధరన్, సీజీఎం (ఆర్‌బీఐ-ముంబై హో), లక్ష్మీ భాస్కరరావు, సీజీఎం జోనల్ హెడ్ (తెలంగాణ), ముత్యాల ఘనాన సుబ్రహత్, జీఎం (ఆర్‌బీఐ-హైదరాబాద్), కమలాకర్ ఘంటి, డీజీఎం ఆర్‌హెడ్ (వరంగల్), ఎల్‌డీఎమ్ హావేలి రాజు, నోడల్ ఆఫీసర్ రవివర్మ, జీవన్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ బాలాజీ సి బి సి గ్రామ తరంగ్ ఇన్ఫార్డ్ జనార్ధన్ రావు బ్యాంకు మిత్ర అల్లగట్ల హరిశంకర్ ఫీల్డ్ ఆఫీసర్ సుశాంత్ గ్రామ మహిళా నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


Source: https://epaper.ninadam.in/